COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : తేది : 21 జూలై, 2020.

## పెట్రోలు, డీజిల్ మీద రాష్ట్రప్రభుత్వం వ్యాట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ మీద వ్యాట్ పెంచడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. వెంటనే దీన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) కోరుతున్నది.

కేంద్ర ప్రభుత్వం ఈ కాలంలో అంతర్జాతీయంగా పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గుతున్నా ప్రతిరోజు పెట్రోలు డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ, రోడ్ సెస్సు వేసి ఒక్కొక్క లీటరుకు రూ.11 నుండి 12లు పెంచింది. కరోనా నేపథ్యంలో ఉపాధి లేక, వ్యాపారాలు సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఈ రకంగా భారాలు వేయడం దేశవ్యాపితంగా నిరసనలకు గురైంది.

ఈ ఆందోళన మరువకముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ రకంగా పన్నులు వ్యాట్ పెంచడం గర్హనీయం. ప్రజలపై భారాలు మోపే కేంద్ర ప్రభుత్వం యొక్క పన్నుల విధానాన్ని ఖండించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అలా చేయకపోగా మళ్ళీ ప్రజలమీద భారాలు మోపే వైఖరి సరైంది కాదు.

కేంద్ర ప్రభుత్వం ఒక ప్రక్క రాష్ట్రాల హక్కులు హరిస్తూ ఉంది. మరోవైపు రాష్ట్రానికి రావాల్సిన జిఎస్టీ నిధులు సకాలంలో ఇవ్వడం లేదు. ఇలాంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం మీద దృష్టి ఎక్కుపెట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై భారాలు మోపడాన్ని సిపిఐ(యం) ఖండిస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి